

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 03-11-2025 | సంపుటి - 25 | సంచిక -168 | రూ : 4 | పేజీలు: 8


## దమ్ముంటే
# ఆ పథకం ఆపండి..
### సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్



- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్
- సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం
- మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య

2లో



2లో

## ఇస్రో ఖాతాలో...
# బాహుబలి విజయం
### సీఎంఎస్03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్
- భారత నావికాదళానికి చెందిన CMS-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి



2లో

- మృతుల్లో 8 మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు.. మరో 12 మందికి తీవ్ర గాయాలు
- హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్లో ఘోరం
- పేలుడు ధాటికి ఎగిసిపడ్డ మంటలు.. ఒక కారు దగ్ధం



## ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
### ఎర్రన్నాయుడికి చంద్రబాబు నివాళి

- ఆయన ఉన్నత విలువలకు ప్రతిరూపమన్న సీఎం
- ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచారని వ్యాఖ్య
- చివరి శ్వాస వరకూ బడుగుల అభివృద్ధికి పాటుపడ్డారన్న నారా లోకేశ్

2లో




## కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగాలు

మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీ

- మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీ
- రాత పరీక్ష లేకుండా నేరుగా నియామకం
- ఈ నెల 21తో ముగియనున్న దరఖాస్తు గడువు

రక్షణ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ(మెదక్) నియామక ప్రకటనను విడుదల చేసింది. సంస్థలోని జూనియర్ టెక్నీషియన్, డిప్లొమా టెక్నీషియన్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నెల 1 నుంచే దరఖాస్తు గడువు ప్రారంభం కాగా.. 21వ తేదీతో గడువు ముగుస్తుందని ప్రకటించింది. కాంట్రాక్ట్ బేసిస్ పై మొత్తం 34 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ది డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్, ఎద్దుమైలారం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 502205 చిరునామాకు పంపించాలని సూచించింది. రాత పరీక్ష లేకుండా ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొంది. పూర్తి వివరాలను ddpdoo.gov.in

తరువాయి 2లో

## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

2లో



- పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదన్న కేటీఆర్
- పెద్దలకో న్యాయం పేదోళ్లకో న్యాయమని ఆరోపణ
- పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు
### సత్య నాదెళ్ల కీలక ప్రకటన

- గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించిన మైక్రోసాఫ్ట్
- మళ్లీ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న సంస్థ
- ఈసారి పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే ఫోకస్
- తమ ఉద్యోగుల సంఖ్య పెంచుతామని ప్రకటించిన సీఈవో సత్య నాదెళ్ల
- ఏఐతో తక్కువ మందితో ఎక్కువ పని సాధిస్తామని వెల్లడి
- భారీ ఉద్యోగ కోతల తర్వాత కొత్త నియామకాల ప్రకటన



## 42% రిజర్వేషన్ల సాధనకు
# 'అష్టాంగ' ఆందోళనలు

- డిసెంబరు తొలివారంలో పార్లమెంటు ముట్టడి
- బీసీ ఐకాస విస్తృతస్థాయి సమావేశంలో నేతల నిర్ణయం

2లో






## గూగుల్ మ్యాప్స్ నుంచి
# ఆర్టీసీ బస్ రిజర్వేషన్!

- త్వరలో అందుబాటులోకి

హైదరాబాద్: బస్సు టికెట్ రిజర్వేషన్, ఛార్జీల చెల్లింపులను మరింత సులభతరం చేయడంపై ఆర్టీసీ యాజమాన్యం దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఆర్టీసీ వెబ్‌సైట్, లేదంటే

తరువాయి 2లో

# మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 02 : గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్నర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఏఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, 'టార్గెటెడ్ స్కేలింగ్' దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఏఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఏఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక 'అన్‌లెర్నింగ్, లెర్నింగ్' ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఏఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9,000 మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

మెక్సికో, నవంబర్ 02: మెక్సికోలోని హెర్మోసిల్లో సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సూపర్ మార్కెట్లో శనివారం బాంబు పేలింది. దీంతో సూపర్ మార్కెట్ భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు సహా పలువురు వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పన్నెండు మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. సూపర్ మార్కెట్లో ఎగిసిపడ్డ మంటలు విస్తరించడంతో బిల్డింగ్ ముందున్న పార్కింగ్ ప్లేస్ లోని ఓ కారు దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై సోనోరా రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో స్పందించారు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...
## సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

ఢిల్లీ, నవంబర్ 02 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం CMS03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ LVM3M5 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన LVM3M5 రాకెట్, CMS03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. GSAT 7Rగా కూడా పిలిచే ఈ CMS03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు. సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి...
## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్, నవంబర్ 02 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ..
## ఎర్రన్నాయుడికి సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి, నవంబర్ 02 : దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. ఎర్రనాయుడు వర్ధంతి సందర్భంగా చంద్రబాబు దివంగత నేతను గుర్తుచేసుకున్నారు. ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ అని, ఉన్నత విలువలకు ప్రతిరూపమని కొనియాడారు. రాష్ట్రంతో పాటు జాతీయ రాజకీయాల్లోనూ ఎర్రన్నాయుడు తనదైన ముద్ర వేశారని చంద్రబాబు చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచారని గుర్తుచేశారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. ఎర్రన్నాయుడు తన చివరి శ్వాస వరకూ బడుగుల అభివృద్ధి కోసమే పాటుపడ్డారని అన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో నడపడానికి ఆయన ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఎర్రన్నాయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## పదో తరగతి, ఐటీఐ అర్హతతో కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగాలు

హైదరాబాద్, నవంబర్ 02 : రక్షణ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (మెదక్) నియామక ప్రకటనను విడుదల చేసింది. సంస్థలోని జూనియర్ టెక్నీషియన్, డిప్లొమా టెక్నీషియన్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నెల 1 నుంచే దరఖాస్తు గడువు ప్రారంభం కాగా.. 21వ తేదీతో గడువు ముగుస్తుందని ప్రకటించింది. కాంట్రాక్ట్ బేసిస్ పై మొత్తం 34 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ది డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్, ఎద్దుమైలారం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502205 చిరునామాకు పంపించాలని సూచించింది. రాత పరీక్ష లేకుండా ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొంది. పూర్తి వివరాలను ddpdoo.gov.in వెబ్ సైట్ లో చూడాలని ప్రకటనలో తెలిపింది.

* పోస్టులు: డిప్లొమా టెక్నీషియన్ (సీఎన్సీ ఆపరేటర్) 10, జూనియర్ టెక్నీషియన్ (మిల్రైట్) 05, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్ ఎలక్ట్రిక్) 05, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్ జనరల్) 03, జూనియర్ టెక్నీషియన్ (మిల్లర్) 01, జూనియర్ టెక్నీషియన్ (ఎగ్జామినర్ ఇంజినీరింగ్) 09, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్ జనరల్) 01.
* అర్హతలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతిలో ఉత్తీర్ణత, సంబంధిత విభాగంలో ఐటీఐ పాస్ అయి ఉండాలి. అభ్యర్థులకు పని అనుభవం తప్పనిసరి.
* వయోపరిమితి: 18 నుంచి 30 సంవత్సరాలు (రిజర్వేషన్ ప్రకారం సడలింపు ఉంటుంది).

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

హైదరాబాద్, నవంబర్ 02 : మెక్సికోలోని హెర్మోసిల్లో సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సూపర్ మార్కెట్లో శనివారం బాంబు పేలింది. దీంతో సూపర్ మార్కెట్ భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు సహా పలువురు వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పన్నెండు మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. సూపర్ మార్కెట్లో ఎగిసిపడ్డ మంటలు విస్తరించడంతో బిల్డింగ్ ముందున్న పార్కింగ్ ప్లేస్ లోని ఓ కారు దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై సోనోరా రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో స్పందించారు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## రేపటి నుంచి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎయిర్‌బోర్న్ సర్వే

హైదరాబాద్, నవంబర్ 02 : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోంది. సోమవారం నుంచి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎయిర్ బోర్న్ సర్వే ప్రారంభించనున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఎన్జీఆర్ఐ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా.. సొరంగం తవ్వాల్సిన మిగిలిన 9 కిలోమీటర్ల మేర సర్వే చేపట్టనున్నారు. ఎయిర్ బోర్న్ సర్వేతో భూగర్భంలో పరిస్థితిని అధ్యయనం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సర్వేను పర్యవేక్షించనున్నారు.



### భూపొరల అధ్యయనం

ఇన్‌లెట్ 14వ కి.మీ. వద్ద షియర్ జోన్ (లూస్ సాయిల్) వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రమాదకర జోన్లు సొరంగం తవ్వే ప్రాంతంలో ఇంకా ఎక్కడైనా ఉన్నాయా? ఇతర భూభౌతిక పరిస్థితులు ఎలా ఉన్నాయి? నీటి ప్రవాహాలు, ఇతర భూ పొరలు ఎలా ఉన్నాయో? అధ్యయనం చేయనున్నారు. సర్వే కోసం కెనడాకు చెందిన అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలను వినియోగించనున్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రకాష్ కుమార్, హెచ్‌వీఎస్ సత్యనారాయణ పర్యవేక్షణలో పరీక్షలు చేయనున్నట్లు సమాచారం. ఎస్ఎల్‌బీసీ సొరంగం మొత్తం 43.931 కి.మీ. కాగా ఇన్‌లెట్ వైపు 13.936 కి.మీ. పూర్తయ్యింది. ఔట్‌లెట్ వైపు 20.435 కి.మీ. తవ్వారు. ఇంకా 9.533 కి.మీ. పూర్తిచేయాల్సి ఉంది. మొత్తం టన్నెల్ మార్గాన్ని సర్వే చేయనున్నారు. ఆ తర్వాతే పనులు చేపట్టడంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## గూగుల్ మ్యాప్స్ నుంచి ఆర్టీసీ బస్ రిజర్వేషన్!

హైదరాబాద్: బస్సు టికెట్ రిజర్వేషన్, ఛార్జీల చెల్లింపులను మరింత సులభతరం చేయడంపై ఆర్టీసీ యాజమాన్యం దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఆర్టీసీ వెబ్‌సైట్, లేదంటే బస్టాండ్లలో కౌంటర్ల నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు రిజర్వు చేసుకోవాల్సి ఉంది. త్వరలో గూగూల్ మ్యాప్స్ నుంచి ఆర్టీసీ బస్సుల సమాచారం తెలుసుకోవడంతోపాటు.. అప్పటికప్పుడే రిజర్వేషన్ చేసుకునే సదుపాయాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థ సిద్ధమవుతోంది. అమల్లోకి వస్తే..మొబైల్ ఫోన్‌లో 'గూగుల్ మ్యాప్స్'లోకి వెళ్లి, ఏ ఊరికి వెళ్లాలనే వివరాలు నమోదుచేసి, ఎక్కాల్సిన బస్సును ఎంచుకుని..డబ్బులు చెల్లిస్తే చాలు.. అప్పటికప్పుడు రిజర్వేషన్ ఖరారవుతుంది. మొబైల్‌కే ఈటికెట్ వచ్చేస్తుంది. రిజర్వేషన్ ఉన్న బస్సులకే కాకుండా.. రిజర్వేషన్ లేని బస్సుల్లోనూ టికెట్లను ఇదే విధానంలో తీసుకుని, ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు సమాచారం.

### బస్సుల సమాచారం గూగుల్‌కు

తెలంగాణ పరిధిలో తిరిగే బస్సులు, అంతర్రాష్ట్ర సర్వీసుల వివరాలను గూగుల్‌కు ఇచ్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం జాబితా సిద్ధం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సిటీ బస్సుల సమాచారాన్ని ఐటీ శాఖ ద్వారా గూగుల్‌కు కొద్దిరోజుల క్రితం అందించినట్లు ఆర్టీసీ వర్గాల సమాచారం. గూగుల్స్ మ్యాప్స్‌లో ప్రస్తుతం టెస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా..రెండు, మూడు వారాల తర్వాత ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిసింది. తొలుత హైదరాబాద్ సిటీ బస్సుల సమాచారం అందుబాటులోకి వచ్చాక, జిల్లా బస్సుల వివరాలనూ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ వర్గాల సమాచారం.

### కార్డు చూపగానే.. టికెట్..

బస్సెక్కిన తర్వాత క్రెడిట్, డెబిట్ కార్డుతో చెల్లింపులు చేసి టికెట్ తీసుకునే సదుపాయం ఇప్పుడు అమల్లో ఉంది. ఈ విధానంలో కార్డుదారు..పిన్ నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది.

## 42% రిజర్వేషన్ల సాధనకు 'అష్టాంగ' ఆందోళనలు

హైదరాబాద్: బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 6 నుంచి ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తున్నట్లు బీసీ ఐకాస నేతలు వెల్లడించారు. వచ్చే 3 నెలలపాటు గల్లీ నుంచి దిల్లీ వరకు 8 రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇందుకు గౌతమ బుద్ధుడి స్ఫూర్తితో 'అష్టాంగ' ఆందోళనలుగా నామకరణం చేశామని తెలిపారు. బీసీ ఉద్యమ కార్యాచరణపై ఆదివారం బంజారాహిల్స్‌లోని కళింగ భవనంలో ఐకాస, పలు పార్టీల నేతల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం బీసీ ఐకాస వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఈ ఉద్యమంతో బీసీలందరికీ తెలంగాణ దిక్సూచిగా మారనుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో క్రమంగా ఐక్యత పెరుగుతోందన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో, ప్రత్యేక తెలంగాణలో ఇప్పటివరకు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కాకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ.. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టేలా ఎంపీలపై ఒత్తిడి తేవాలని సూచించారు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

* ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు ( కాప్రా చెరువు అలగు టూ ఎల్లారెడ్డి గూడ ) సీసీ రోడ్డు, అలాగే శ్రీ సాయి శివ నగర్ ( ఆర్ టీసి కాలని ) కాప్రా ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పలు కాలనీ అధ్యక్షులు , కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు సకాలంలో చికిత్స అందించాలి: రేణు దేశాయ్



ప్రజాస్ఫూర్తి, కాప్ర. కాప్రాలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ది ఫర్‌టైల్స్" పెట్ క్లినిక్, స్టోర్, ఫార్మసీ, బోర్డింగ్ సెంటర్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ వెట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. జ్ఞాన ప్రకాష్ మంతాని, సినీ నటి, ఎస్.ఏ.ఏ.ఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు రేణు దేశాయ్ హాజరయ్యారు. క్లినిక్‌ను ప్రారంభించిన అనంతరం రేణు దేశాయ్ మాట్లాడుతూ... పెంపుడు జీవులకు సరైన సమయంలో చికిత్స అందించాలని, వాటిపట్ల ప్రేమతో, ఆప్యాయతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్.టి.డి.ఎఫ్.ఓ. కాజీపేట పురుషోత్తం మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. క్లినిక్ నిర్వాహకులు డా. సహజ్ కాజీపేట మాట్లాడుతూ... తమ ఆసుపత్రిలో ఇంట్లో పెంచుకునే జంతువుల కోసం అవసరమైన వ్యాక్సిన్‌లు, ఔషధాలు, ఆహారం మరియు ఇతర వస్తువులు అన్నీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేకాక, పెంపుడు జీవులకు అత్యవసరమైన శస్త్రచికిత్స సదుపాయాలు కూడా కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమ క్లినిక్‌ను సందర్శించే వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్‌లు అందిస్తున్నామని, పెంపుడు జంతువులకు ఉత్తమ స్థాయి సేవలు అందిస్తామని డా. సహజ్ హామీ ఇచ్చారు.

# రెడ్డి శ్రీనివాస్ రావు కు డాక్టరేట్ ప్రదానం



ప్రజాస్ఫూర్తి, కాప్ర : సామాజిక సేవా విశేషమైన కృషి చేస్తున్న రెడ్డి శ్రీనివాస్ రావు కు మలేసియాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం ఎల్బీనగర్లోని ఒక హోటల్ లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైఎస్ ఛాన్సలర్ జయంతి ప్రసాద బాబు చేతులు మీదుగా శ్రీనివాసరావు డాక్టరేట్ అందుకున్నారు. ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ రావు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వచ్చి తొలిదశలో విద్యార్థి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు. అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల వైపు మొగ్గు చూపి రాష్ట్ర వ్యాప్తంగా తనదైన పాత్ర పోషించారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్లో చేరి పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు, ఇతర సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలిండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ లో చేరి 15 ఏళ్ల పాటు హైదరాబాద్ జంట నగరాల అధ్యక్షులుగా ఉండి, బడుగుల హక్కుల కోసం పోరాడారు. ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తుగా ఇప్పుడు మాస్ట్రో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ కవిత , డాక్టర్ ఏవీ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మాణిక్యాంబదేవి శ్రీ పుణ్యలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

* కొనసాగుతున్న శ్రీ పుణ్యలింగేశ్వరస్వామి క్షేత్రం కార్తీక మాసం ఉత్సవాలు
* భక్తిశ్రద్ధలతో పాల్గొన్న దాతలు, భక్తులు
* అమ్మానాన్న ఆశ్రమ వ్యవస్థాపకుడు శ్రీ శంకర్ గురూజీ





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలికొండ రోడ్డులోని అమ్మానాన్న అనాధాశ్రమం పక్కన నిర్మించిన పుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు, కార్తీక మాస ఉత్సవాలు ఆదివారం కొనసాగాయి. అమ్మానాన్న అనాధాశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శంకర్ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ మాణిక్యాంబదేవి సమేత శ్రీ పుణ్యలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం మండప పూజలు, విగ్రహములకు అభిషేకాలు నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి గణపతి హోమం, ఏకాక్షర గణపతి పారాయణం, నివేదన, మంత్ర పుష్పం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాలం నిత్య పూజ, దారిద్ర్య దహన హవనం, కుంభ హారతి, నివేదన నిర్వహించారు. తదనంతరం తీర్థ ప్రసాదణ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. భక్తులు పెద్ద ఎత్తున భజనలు నిర్వహించారు. కాశీ నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన 12మంది పురోహితులు సాయంత్రం 7గంటలకు గంగా హారతి నిర్వహించారు. సోమవారం మండప పూజలు, అభిషేకము, అలంకరణ, ఛండీ హోమం, నివేదన, మండప పూజలు, ఛండీ మూల మంత్ర హవనం, నింబ హారతి, మణి ద్వీపవర్ణన, నివేదన, తీర్థ ప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

* భక్తులు సమర్పించే కానుకలతోనే అనాధుల ఆకలి

**తీర్చడమే లక్ష్యం: శ్రీ శంకర గురూజీ**

శ్రీ పుణ్యలింగేశ్వరస్వామి క్షేత్రం నిర్మాణం తర్వాత భక్తులు సమర్పించే కానుకలతోనే ఈ అనాధుల ఆకలి తీర్చడమే క్షేత్ర నిర్మాణ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా శ్రీ శంకర గురూజీ మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా చౌటుప్పల్ మండల కేంద్రంలో అమ్మానాన్న అనాధాశ్రమాన్ని ఏర్పాటు చేసి అనాధలకు సేవ చేశానన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి అనాధలను అక్కున చేర్చుకొని, వారి బాగోగులు చూశానన్నారు. ఇక నుంచి శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి క్షేత్రం ఆధ్వర్యంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. క్షేత్రానికి అనుబంధంగా ఉన్న అమ్మనాన్న అనాధ ఆశ్రమంలో సుమారు 600మంది నిరాధారుల పోషణ కోసం, శ్రీ శంకర గురూజీ దాతల సాయంతో ఈ శివాలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ మహోత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా, పంచమహాయాగాలు, ఏకాదశ రుద్ర, లక్ష్మీ గణపతి, చండీ, మృత్యుంజయ, సుదర్శన యాగాలు విశేషంగా నిర్వహించబడుతున్నాయన్నారు. ఈనెల 20వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు గంగా హారతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాగాల్లో అనేకమంది భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించనున్న శివపార్వతుల కల్యాణంలో పాల్గొని పుణ్యలింగేశ్వరస్వామి ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్.ఎల్.సి. కార్యక్రమం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పాల్వంచ నెహ్రూనగర్ లోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వ సమావేశం (స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ ) ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగింది, ఈ ప్రదర్శన సమావేశంలో మొదటి మరియు రెండవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి తరగతి గదిలో తాము నేర్చుకున్న విషయాలను తల్లితండ్రుల ముందు అద్భుత విద్యాకౌశల్య ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమాదేవి విద్యార్థుల ప్రదర్శనను జూమ్ లో తిలకించి విద్యార్థులు, తల్లితండ్రులతో మాట్లాడుతూ నేటి ఈ చిన్న చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప కలలు చేరుకోవడానికి శ్రీకారం అని తెలిపారు. నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల రెడ్డి తన సందేశంలో నారాయణ విద్యాసంస్థ ప్రారంభించిన ఈ విద్యార్థుల నేతృత్వ సమావేశం తల్లితండ్రులు తమ పిల్లల గురించి కోరుకునే బంగారు భవిష్యత్తుకు పునాది అన్నారు. ఖమ్మం ఎజిఎం రాంకీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల నేతృత్వంలో సమావేశాలు నిర్వహించడం ఒక గొప్ప అభివృద్ధి పునాది అని, దీనిద్వారా విద్యార్థులు తమ విద్యా పురోగతిని తల్లిదండ్రులకు ప్రదర్శించడం, తమ అభ్యాస అనుభవాలను పంచుకోవడం ద్వారా మాట్లాడే నైపుణ్యం, విశ్వాసం పెంపొందించుకుంటారు" అని పేర్కొన్నారు. ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఎస్.ఎల్.సి. కోసం తరగతి గదులను స్వయంగా అలంకరించడం, వివిధ మార్గాల్లో తమ అభ్యాసాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయం అని వారు నేర్చుకున్న భావనలపై ప్రసంగాలు ఇవ్వడం. తల్లిదండ్రులతో తమ పురోగతిని చర్చించడం వారి బాధ్యతా భావం మరియు అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి ఎలాంటి విన్నూత కార్యక్రమం నిర్వహించిన నారాయణ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. తమ చిన్నారులపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి, కోఆర్డినేటర్ వినోదలక్ష్మి, ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు , సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ నరేష్, సిసిఎ రహీమా, ఆర్ట్ క్రాఫ్ట్ యామిని, ఏవో వీర, పిఇటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

* కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : భారతదేశపు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు కేపీ వివేకానంద్ అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐడిపిఎల్ డి మార్ట్ నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వరకు స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ ఆధ్వర్యంలో . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో పాటు జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, సాయి సిద్ధార్థ హాస్పిటల్ డాక్టర్ కిరణ్ గ్రంధి వ్యాపారవేత్త మోహన్ రావు లు హాజరై త్రీ కే రన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మధుబాబు చెక్కిలే, శ్రీకాంత్ యాదవ్, నవీన్, తిమ్మయ్య, శ్రీనివాస్, విజయ్, సందీప్, రాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన రేగళ్ల సతీష్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్ర : తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుని రేగళ్ల సతీష్‌రెడ్డి, కొప్పుల కుమార్, గిల్బర్ట్ , సురేష్‌నాయక్,ప్రవీణ్, పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు..

# ఘనంగా రుద్రాభిషేకము సుదర్శన హోమము



బోయినపల్లి , ప్రజాస్ఫూర్తి: కార్తీకమాసం చిలుకురు ద్వాదశి సందర్భంగా న్యూ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డు గల శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల పాఠశాల యందు ఆదివారం రుద్రాభిషేకము సుదర్శన హోమము తులసీ దామోదర కళ్యాణము సత్యనారాయణ వ్రతము సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి సురేంద్ర, జంపన ప్రతాప్, విద్యార్థులు అధ్యాపకులు ,పూర్వ విద్యార్థులు కళాశాల శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ రౌడీల దాడి హేయమైన చర్య

ప్రజాస్ఫూర్తి ఇల్లందు: పినపాక నియోజకవర్గం మణుగూరులోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ మీద కాంగ్రెస్ పార్టీ అల్లరి గుండాల దాడిని ఖండిస్తూ ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే & ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు ఇల్లందు పట్టణం జె.కె.కాలనీ వద్ద గల భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్ అధ్యక్షతన ఇల్లందు పట్టణ పార్టీ మండల పార్టీ వారి శ్రేణులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, ఉద్యమ నాయకులు లకావత్ దేవీలాల్ నాయక్,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మరియు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక మాట్లాడుతూ. ఈనెల 7వ తారీఖున ప్రభుత్వ వైఫల్యాల మీద అసమర్ధ కాంగ్రెస్ పరిపాలన పట్ల



ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల వల్ల ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దాడులకు దిగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన లేక రాక్షస పాలననా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ రౌడీ దాడి పట్ల పోలీసులు ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైఫల్యాల మీద శాంతియుతంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించిన, మా సోషల్ మీడియా నాయకులు ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రశ్నించిన తక్షణమే అరెస్టులు నోటీసులు ఇచ్చే పోలీసులు ఇంత విచక్షణారహితంగా దాడులు జరిపి ఫర్నిచర్ ధ్వంసం చేసి, దాడిని కూడా చిత్రీకరించి,సోషల్ మీడియాలో వైరల్ చేస్తుంటే దాడి చేసిన వారిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గూండాలు నాయకులు తన వైఖరి మార్చుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెప్పి తీరుతామని,మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు పట్టణ నాయకులు మరియు 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శీను,ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు డేరంగుల.పోశం, ఇల్లందు పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు కడగళ్ల నారాయణమ్మ,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె .గాజీ, మసూద్ రబ్,ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం & యువజన నాయకులు గిన్నారపు రాజేష్,కాసాని హరిప్రసాద్, సత్తాల. హరికృష్ణ, భూక్య సురేష్, నీలం రాజశేఖర్,ఎస్.కె చాంద్ పాష, కొండూరి రవికాంత్,నెమలి.నిఖిల్ ,ఇల్లందు మండల యువజన నాయకులు గుడిబండ్ల శ్యామ్, ఇల్లందు మండల నాయకులు పూదూరి లక్ష్మీనారాయణ,ఇల్లందు పట్టణ నాయకులు,బొడ్డుపల్లి సతీష్,మిర్జాబేగ్, దుంపటికృష్ణ,బాసాని రాములు,ఇల్లందు మండల నాయకులు బింగి వెంకన్న, సోమన్న పాల్గొన్నారు.

## రాజ్ గోపాల్ రెడ్డికి ఇందిరమ్మ ఇంటిని చూపిస్తూ మురిసిపోయిన బుర్ర రాములమ్మ

* **మీ వల్లే ఇల్లు కట్టుకుంటున్నానని చెబుతున్న రాములమ్మ కండ్ల లో ఆనందం, మాటల్లో ఆత్మీయత***
* **తాను నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి రాజ్ గోపాల్ రెడ్డి ని తీసుకెళ్లిన రాములమ్మ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి అనుకోని అతిథి ఎదురొచ్చి, తన ఇంటికి తీసుకెళ్ళింది. మొదటి విడత జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బుర్ర రాములమ్మ తనకున్న స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుంది..ఇప్పటికే మూడు విడతలుగా రూ.4లక్షలు రాములమ్మకు ప్రభుత్వం నుంచి అందాయి. ఇంటినిర్మాణ పనులు కొన సాగుతున్నాయి. తాను మీ వల్లే ఇల్లు కట్టుకుంటున్నానని, నా ఇంటికి మీరు రావాలని ఆనందంతో ఆత్మీయతతో అభిమానంతో పిలిచింది. రాములమ్మ పిలవగానే క్షణం ఆలస్యం చేయకుండా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించి, ఎన్ని బిల్లులు వచ్చాయి, ఎంత ఖర్చయిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీరు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించకపోతే నేను సొంత ఇల్లు కట్టుకోలేక పోయేదానినని మీ వల్లే ఈరోజు ఇల్లు కట్టుకుంటున్నారని మురిసిపోయింది.. రాములమ్మ మురిసిపోతూ చెబుతున్న మాటలు విన్న రాజ్ గోపాల్ రెడ్డి మీ ఇంటి నిర్మాణం పూర్తవడానికి రూ.2లక్షలు పంపిస్తానని మాట ఇచ్చారు. అక్కడే ఉన్న స్థానిక నాయకులను రాములమ్మ ఇల్లు పూర్తయ్యే వరకు చూడాలని ఆదేశించారు.

## హైదరాబాద్ మేయర్‌కు కాంగ్రెస్ కీలక బాధ్యతలు



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీలు కష్టపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు పలు ప్రయత్నాలు ప్రారంభించింది. ఉపఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం నాడు ఈ మేరకు ఓ జాబితా విడుదల చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నిక 2025 కోసం ఈ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి (జీహెచ్ఎంసీ మేయర్), కోచైర్మన్‌గా ఎరవత్రి అనిల్ కుమార్ (మాజీ ఎంఎల్ఏ) లు నియమితులు. సభ్యులుగా సి. రోహిణ్ రెడ్డి (ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు), సమీర్ వల్లువుల్లా (హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు), మోతే శ్రీలతా శోభన్ రెడ్డి (జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్), పి. విజయారెడ్డి (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), ఎం. రజితా పరమేశ్వర్ రెడ్డి (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), బొంతు శ్రీదేవి (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), బానోతు సుజాత (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), మహాలక్ష్మి రామన్ గౌడ్ (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), వి. పూజిత (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), ఆర్. మంజుల (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), బూరుగడ్డ పుష్ప (జీహెచ్ఎంసీ కార్పొరేటర్), పి. ఇందిరా శోభన్, రేగులపాటి రమ్యారావు, ఉజ్మా షకీర్ ఉన్నారు. ఈ కమిటీ ఉపఎన్నిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయనుంది.

## గోల్ఫ్ ఈవెంట్ తెలంగాణకు రావడం గర్వంగా ఉంది



గోల్ఫ్‌కు చిరునామాగా మారుతున్న హైదరాబాద్ మరో అతిపెద్ద టోర్నీకి వేదికైంది. తొలిసారి భారత్ ఆతిథ్యమిస్తున్న ప్రతిష్టాత్మక 60వ ఐజీఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో 24 దేశాలకు చెందిన 180 మంది రోటరీ గోల్ఫ్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. పలు సేవాకార్యక్రమాలను నిర్వహించే రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గోల్ఫింగ్ ఫెలోషిప్ ఆఫ్ రోటారియన్స్ (ఐజిఎఫ్ఆర్) సహకారంతో ప్రసూతి ,శిశు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతీ ఏడాదీ దీనిని నిర్వహిస్తోంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్, బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్ , పూటీ గోల్ఫ్ కౌంటీలలో ఈ ఛాంపియన్ షిప్ జరుగుతుంది. ఈ టోర్నీ ద్వారా కేవలం గోల్ఫ్ క్రీడ ప్రమోషన్ కోసమే కాకుండా మన దేశంలోని పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలు, ఆతిథ్యం వంటి వాటిని విదేశీ గోల్ఫర్లకు అందించడమే లక్ష్యంగా ఉండబోతోంది. హైదరాబాద్ లో అద్భుతమైన ఫలఖ్ నామా ప్యాలెస్ , గోల్కొండ ఫోర్ట్ వంటి టూరిజం స్పాట్స్ నూ ఈ ఛాంపియన్ షిప్ లో భాగం చేశారు.



## కంటి సమస్యతో ఏ ఒక్కరు బాధపడొద్దు

* **చౌటుప్పల్ లో పదవ విడత కంటి వైద్య శిబిరం**
* **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కంటి సమస్యతో ఏ ఒక్కరూ ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతోనే తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టానని మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ లక్కారం ఓ ప్రైవేటు పాఠశాలలో పదవ కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆరు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు. కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్వహించిన తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 1330మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించడం సంతోషంగా ఉందన్నారు. కంటి వైద్య శిబిరాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువకుడి ప్రాణాలు కాపాడిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

* **సొంత డబ్బు రూ.12,50000లతో యువకునికి కామినేని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి**
* **హర్షం వ్యక్తం చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు**

చౌటుప్పల్,ప్రజాస్ఫూర్తి: మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. కిడ్నీలు దెబ్బతిన్నాయని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకడని, కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని వైద్యులు తెలిపారు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు.. నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు గౌరవ మునుగోడు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు చూడాలని ఆదేశించారు. రూ.12.50లక్షలు కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు. చికిత్స అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం స్వయంగా కామినేని ఆసుపత్రికి వెళ్లి, గణేష్ బాగోగులు తెలుసుకున్నారు.. గణేష్ కుటుంబ సభ్యులకు నేనున్నాను మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.. తన కుమారునికి సొంత ఖర్చులతో



కిడ్నీ మార్పిడి చికిత్స చేయించి కార్పొరేట్ వైద్యం అందించిన రాజగోపాల్ రెడ్డి గారికి గణేష్ తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరించారు. నా కుమారునికి పునర్జన్మ ప్రసాదించావన్నారు. నెల్లి గణేష్ కు సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదార స్వభావానికి, సహాయం చేసే గుణానికి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

* **పల్లె శేఖర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన వరి, పత్తి రైతులకు ఎకరాకు రూ.30వేల చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బల్కే సత్తయ్య, జాల సత్యనారాయణ, రైతుల నేలకు ఒరిగిన వరి, పత్తి, పంటలను శుక్రవారం సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాను కారణంగా మండలంలోని వరి పంటలకు మరియు పత్తి చేనులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరి చేలు నేల మీద పడడంతో వడ్లు, పొలాల్లోనే మొలకెత్తడంతో, ఆరుకాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, బోయ మంకులు, గుండెబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరు స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగాలి

* **అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**




శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి: శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకున్న మహిళలందరు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు ఆదివారం హోప్ అఫ్ హంగర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఆశయంతో ప్రాజెక్ట్ నారీ తేజం పేరుతో మొదటి దశలో భాగంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇరవై మంది నిరుపేద మహిళలకు మూడు నెలల పాటు కుట్టు మిషన్ (స్టిచింగ్) నైపుణ్య శిక్షణ కోర్సును నేర్పించడం జరిగింది. అనంతరం కోర్సు పూర్తిచేసుకున్న మహిళలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా టైలరింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని అటువంటి వారికి అండగా నిలుస్తూ ప్రాజెక్ట్ నారీ తేజం లో భాగంగా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్న హోప్ ఆఫ్ హంగర్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అలేఖ్య, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, మీరయ్య, ఇందిరరాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎయిర్‌బోర్న్ సర్వే

హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోంది. సోమవారం నుంచి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎయిర్ బోర్న్ సర్వే ప్రారంభించనున్నట్టు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఎన్జీఆర్ఐ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా..సొరంగం తవ్వాల్సిన మిగిలిన 9 కిలోమీటర్ల మేర సర్వే చేపట్టనున్నారు. ఎయిర్ బోర్న్ సర్వేతో భూగర్భంలో పరిస్థితిని అధ్యయనం చేయనున్నట్టు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సర్వేను పర్యవేక్షించనున్నారు.

**భూపొరల అధ్యయనం**

ఇన్‌లెట్ 14వ కి.మీ. వద్ద షియర్ జోన్(లూస్ సాయిల్) వల్లే ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రమాదకర జోన్లు సొరంగం తవ్వే ప్రాంతంలో ఇంకా ఎక్కడైనా ఉన్నాయా? ఇతర భూభౌతిక పరిస్థితులు ఎలా ఉన్నాయి? నీటి ప్రవాహాలు, ఇతర భూ పొరలు ఎలా ఉన్నాయో? అధ్యయనం చేయనున్నారు. సర్వే కోసం కెనడాకు చెందిన అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలను వినియోగించనున్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రకాష్ కుమార్, హెచ్‌వీఎస్ సత్యనారాయణ పర్యవేక్షణలో పరీక్షలు చేయనున్నట్లు సమాచారం. ఎస్ఎల్‌బీసీ సొరంగం మొత్తం 43.931 కి.మీ. కాగా ఇన్‌లెట్ వైపు 13.936 కి.మీ. పూర్తయ్యింది. ఔట్‌లెట్ వైపు 20.435 కి.మీ. తవ్వారు. ఇంకా 9.533 కి.మీ. పూర్తిచేయాల్సి ఉంది. మొత్తం టన్నెల్ మార్గాన్ని సర్వే చేయనున్నారు. ఆ తర్వాతే పనులు చేపట్టడంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## ఎమ్మెల్యే కృష్ణారావుకు అరికెపూడి గాంధీ బహిరంగ సవాల్



హైదరాబాద్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. పరస్పర విమర్శలకు దిగడంతో రాజకీయ వేడి రాజుకుంది. ఈ క్రమంలోనే కృష్ణారావుకు, అరికెపూడి గాంధీ బహిరంగ సవాల్ విసిరారు. ఇద్దరి ఆస్తులపై విచారణకు సిద్ధమా?అని నిలదీశారు. తాను రాజకీయాల్లోకి వచ్చాక భూమి కొనుగోలు చేయలేదని స్పష్టం చేశారు." 2008లో నా భూమి ఎస్ఎఫ్‌సీ భూముల్లో ఉందని ఆరోపణలు వచ్చాయి. నా భూమికి ఎస్ఎఫ్‌సీ భూమికి సంబంధం లేదని ఆ తర్వాత హైకోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపణల్లో వాస్తవం లేదు. ఈ విషయంలో ఆయనతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నా. కృష్ణారావు అక్రమాలు త్వరలోనే బయటపెడతాను'' అని అరికెపూడి గాంధీ అన్నారు.

## కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం: మంత్రి

హైదరాబాద్: కులగణన నిర్వహించి దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామన్నారు. బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలన్నారు. మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవననిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పొన్నం హామీ ఇచ్చారు.



*** ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించాలి**

మరోవైపు యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి..వాళ్లంతా ఓటు వేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## హైడ్రా చొరవ.. విహార కేంద్రంగా మారిన కూకట్‌పల్లి నల్లచెరువు

ఒకప్పుడు ఆక్రమణలు, నిర్మాణ వ్యర్థాలతో మురికికూపంగా ఉన్న కూకట్‌పల్లి నల్లచెరువు ఇప్పుడు సరికొత్తగా జలకళను సంతరించుకుంది. హైడ్రా చేపట్టిన అభివృద్ధి పనులతో ఈ చెరువు కూకట్‌పల్లికే మణిహారంలా మారింది. కేవలం ఆరు నెలల వ్యవధిలో చెరువు రూపురేఖలు పూర్తిగా మారిపోయి, స్థానికులకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారింది. ఆదివారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నల్లచెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. చెరువు చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్‌కు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భద్రతను పటిష్టం చేసేందుకు సీసీటీవీ కెమెరాలు, పిల్లలు ఆడుకునేందుకు రెండు ప్లే ఏరియాలు, పెద్దలు సేద తీరేందుకు విశ్రాంతి మందిరాలు, బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు పరిసరాల్లో ఔషధ మొక్కలు నాటి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈ



పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఆక్రమణలతో 16 ఎకరాలకు కుచించుకుపోయిన ఈ చెరువును హైడ్రా అధికారులు రెవెన్యూ రికార్డుల ఆధారంగా 30 ఎకరాల వరకు విస్తరించారు. చెరువు పరిధిలోని 16 వ్యాపార షెడ్లను తొలగించారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడిక, చెత్తను పూర్తిగా తొలగించడంతో చెరువు లోతు 4 మీటర్ల మేర పెరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండుకుండలా మారింది. మురుగునీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## విత్తన చట్టం డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో మంత్రి తుమ్మల సమావేశం



వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక అవసరమని, నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రావడంతో రైతులు అనేక నష్టాలు చవిచూస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 అమలులో పలు లోపాలు ఉండటంతో విత్తన సంస్థలు చట్టంలోని బలహీనతను దుర్వినియోగం చేస్తున్నాయని, దానిని అధిగమించేందుకు వీలుగా డ్రాఫ్ట్ కమిటీ వేసినట్లు తెలిపారు. ఆదివారం సచివాలయంలో విత్తన ముసాయిదా చట్టం డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ముసాయిదా విత్తన ఉత్పత్తికి సంబంధించి తయారు చేయడం జరిగిందని, విత్తన రైతుల హక్కులు, సంక్షేమం కాపాడడం, రైతుకంపెనీ ఒప్పందాల్లో న్యాయం, నాసిరకం విత్తనాలతో నష్టం కలిగిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చట్టం, పారదర్శకత, నియంత్రణలను బలోపేతం చేయడం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ, నిల్వ ప్రోత్సాహం వంటి అంశాలను చేర్చినట్లు తెలిపారు. మొత్తం 8 ఆద్యాయాలు, 32 సెక్షన్లు పొందుపరిచినట్లు వెల్లడించారు. విత్తనోత్పత్తికి సంబంధించి ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, విత్తన ఉత్పత్తి నియంత్రణ, పర్యవేక్షణ వివాదపరిష్కారాలు పొందుపరిచినట్లు తెలిపారు. విత్తన రైతుల సంక్షేమం కోసం విత్తన రైతులకు క్రెడిట్ పెంచి ఇవ్వడం, విత్తనోత్పత్తిపై సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు రూపొందించామన్నారు. సీడ్ కో ఆపరేటివ్ లు, కమ్యూనిటీ సీడ్ బ్యాంకులకు ఆర్థిక సహాయం లాంటి విషయాలు కూడా పొందుపరచడం జరిగిందన్నారు. విత్తన ఉత్పత్తి నియంత్రణ కోసం రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతి, రైతు, ఆర్గనైజర్, కంపెనీ మధ్య త్రి పక్ష ఒప్పందం, కంపెనీలు విత్తన ప్రోగ్రాం సమర్పించడం తప్పనిసరి చేయడం చెల్లింపులో 2/3 భాగం సరఫరా కాలంలో మిగతా భాగం జీవో తర్వాత 30 రోజుల్లో చెల్లించే విధంగా రిజిస్ట్రేషన్ కు నిర్దిష్ట కాల పరిమితి విధించడం లాంటివి ఉన్నాయన్నారు.

*** విత్తన కంపెనీల నియంత్రణలో సాధ్యసాధ్యాలు పరిశీలన**

ప్రస్తుతం చట్టంలో ఉన్న అన్నీ నిబంధనలను, విత్తన కంపెనీల నియంత్రణలో ఉన్న సాధ్య సాధ్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని అమలు చేయడం ప్రస్తుత కర్తవ్యం అన్నారు. కేవలం విత్తనోత్పత్తికే పరిమితం కాకుండా విత్తనం కొన్న ప్రతీరైతుకు, పంట నష్టపోయిన సందర్భములో న్యాయం జరిగే విధంగా చూడడం మన తక్షణ భాద్యతని తెలిపారు. ప్రస్తుత చట్ట పరిధిలో ఉన్న అన్నీ అవకాశాలు పరిశీలించాల్సిందిగా సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశంలో మొట్ట మొదటి సారి ప్రత్తి విత్తన చట్టం తీసుకువచ్చి రూ 1800గా ఉన్న బీటీ పత్తి ప్యాకెట్ ధర రూ 650 కు తీసుకువచ్చామని తర్వాత దేశవ్యాప్తంగా పత్తి ప్యాకెట్ ధర నియంత్రణ ఆరంభమైందన్నారు. ప్రస్తుత చట్టం ముసాయిదా కూడా అవసరమైతే కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తీసుకొచ్చే చట్టం, అమలులో ఉన్న చట్టాలకు అనుబంధంగా మాత్రమే తీసుకువస్తున్నమని, ప్రస్తుత చట్టం లేని అంశాలను మరియు పరిహారం చెల్లింపు వంటి వాటిపై దృష్టి సారించాలని, న్యాయ సమీక్షను నిలబడే విధంగా పటిష్టంగా రూపొందించాలని కోరారు.



## బీబీ నగర్‌లో రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి

బీబీ నగర్: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం అక్కడ నిలుచుని ఉన్న యువతి, యువకుడిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా.. పక్కనే ఉన్న చెరువులో పడి యువతి ప్రాణాలు కోల్పోయింది. వాహనంలోని ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం భువనగిరి ఆస్పత్రికి తరలించారు.

## జూనియర్ కాలేజీల్లో ఇంటర్ బోర్డు తనిఖీలు

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల పనితీరు మెరుగుపరచడంలో భాగంగా ఇంటర్ బోర్డు కాలేజీల్లో తనిఖీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1752 ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు, పరిపాలనా పరమైన నిబంధనలు అమలుపరిచేందుకు ఈ నెల 15 వరకు ఇంటర్ బోర్డు తనిఖీలు నిర్వహించనుంది. ఈ తనిఖీల్లో స్పెషల్ ఆఫీసర్లు, డిప్యూటీ సెక్రటరీలు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు(డీఐఈఓ)లు తమ పరిధిలోని కాలేజీలను తనిఖీ చేయనున్నారు. తనిఖీలు పూర్తయిన వెంటనే సమగ్ర తనిఖీ నివేదికను ఇంటర్ బోర్డు కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుది. తనిఖీల్లో ప్రధానంగా ఆయా అంశాలపై దృష్టి సారించనున్నారు. అందులో ప్రధానంగా ప్రైవేటు కాలేజీల్లో అఫ్లియేషన్ ఉందా లేదా, విద్యార్థుల డేటా ఎంట్రీ సరిగా ఉందా లేదా, ప్రభుత్వ కాలేజీలు కోచింగ్ క్లాసులు నడుపుతున్నారా లేదా పరిశీలిస్తారు. అలాగే కాలేజీలు యూనిఫాం టైం టేబుల్ ఫాలో అవుతున్నాయా లేదా, సిలబస్ పూర్తయిందా, విద్యార్థుల హాజరు ఎంత ఉంది అనేది చెక్ చేస్తారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఇంకా 83 రోజుల సమయం ఉన్నందున దీని ప్రకారం యాక్షన్ ప్లాన్ రూపొందించి సిలబస్ పూర్తి చేస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించనున్నారు. ఇంకా స్టాఫ్ డేటా సబ్మిషన్ అయిందా లేదా, కాలేజీల్లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయి, సీసీ కెమెరాల పనితీరు ఎలా ఉంది, అన్ని సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పాక్షికంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను పరిశీలిస్తారు. తనిఖీ సమయంలో అధికారులు కాలేజీల సంస్థాగత రికార్డులు, సిబ్బంది వివరాలు, విద్యార్థుల హాజరును తప్పనిసరిగా ధ్రువీకరించాలి. కాలేజీలు బోర్డు నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనిచేస్తున్నాయో లేదా నిర్ధారించాలి. తనిఖీ అధికారులు అన్ని కాలేజీల వివరాలను అక్కడిక్కడే అకడమిక్ మాడ్యుల్ లో సేకరించి, నమోదు చేయాలని ఇంటర్ బోర్డు సూచించింది.

## హైడ్రాలో బీఆర్ఎస్ కోవర్టులు..
# జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైడ్రా అధికారులపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు హైడ్రా అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే కుట్రలో భాగంగా ఓవరాక్షన్ చేస్తున్నారని అన్నారు. వారి ప్రవర్తన బీఆర్ఎస్‌కు లాభం చేకూరేలా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అలాంటి అధికారులపై హైడ్రా చీఫ్ రంగనాథ్ దృష్టి పెట్టాలని సూచించారు. కేటీఆర్ కూడా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందని అన్నారు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడే కేటీఆర్‌కు హైడ్రా గుర్తుకు వస్తోందని జగ్గారెడ్డి విమర్శలు చేశారు. ఇన్ని రోజులు హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అనుకూల హైడ్రా అధికారుల వల్ల ఎవరైనా నష్టపోతే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్తాని అన్నారు. హైడ్రా అంశం తెరపైకి తెచ్చి జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు.





## ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు పీజీ సీట్లు

రాష్ట్రానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గుడ్ న్యూస్ చెప్పింది. 202526 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మరో 75 పీజీ సీట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు మెరుగుపడడంతో 7 కాలేజీల్లో పీజీ సీట్లకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త మెడికల్ కాలేజీల్లోనూ పీజీ సీట్ల పెంపుతో వైద్య విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లుగా ఎన్ఎంసీ స్పష్టం చేసింది. నల్గొండ 19, రామగుండం 16, సూర్యాపేట 16, సిద్దిపేట 8, మహబూబ్ నగర్ 4, నిజామాబాద్ 4, ఉస్మానియా మెడికల్ కాలేజీ 4 సీట్లు (మొత్తం 75 సీట్లు) కేటాయిస్తూ ఎన్ఎంసీ ఆదేశాలిచ్చిందని డీఎంఈ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

**పీజీ సీట్ల పెంపుతో మెరుగైన వైద్యం...**

తాజాగా పీజీ సీట్ల పెంపుతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లు 1191 ఉంటే పెరిగిన సీట్లతో కలిపి 1266 కానుంది. కాగా ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య 1789. మొత్తంగా 3055 పీజీ మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రస్తుతం పెంచిన 75 సీట్లతో పీజీ వైద్య విద్య మరింత బలోపేతం అవుతుంది.

# పట్నాలో మారింది కొంతే.. మారాల్సిందెంతో!

దేశంలోని ఇతర నగరాలకు భిన్నంగా ఉండే బిహార్ రాజధాని పట్నాలో ఒకప్పుడు పరిస్థితి భయం భయంగా ఉండేది. కిడ్నాప్‌లు, హత్యలతో అట్టుడికేది. బలవంతపు వసూళ్లకు కేంద్రంగా ఉండేది. ఉపాధి ఎలాగూ ఉండేది కాదు.. వ్యాపారం చేసుకోవాలన్నా జనం భయపడేవారు. గత కొన్నేళ్లుగా ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. ఒకప్పుడు సాయంత్రమైతే నగరం బోసిపోయేది. కానీ ఇప్పుడు సాయం సంధ్యవేళల్లో జనం గంగా నదీ తీరాన సేదతీరుతున్నారు. రాత్రుళ్లు పట్నా మెరీన్ డ్రైవ్‌గా పిలిచే ఆ ప్రాంతంలో వెలుగుజిలుగుల మధ్య ఆహ్లాదంగా గడుపుతున్నారు. కానీ ఇప్పటికీ ఈ నగరం ఎంతో మారాల్సి ఉందని అంటున్నారు అక్కడి యువతరం. పరిశ్రమలు రావాలని, ఐటీ రంగం వేళ్లూనుకోవాలని, స్థానికంగానే ఉపాధి లభించాలని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఇతర నగరాలకు వలస వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని, ఉద్యోగాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి



అసెంబ్లీ ఎన్నికల్లో అలాంటి హామీలిచ్చే నేతలకే ఓటేస్తామని స్పష్టం చేస్తున్నారు. పట్నాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. గత ఎన్నికల్లో పట్నాలోని 9 నియోజకవర్గాల్లో మహాగఠ్‌బంధన్, 5 చోట్ల ఎన్డీయే విజయం సాధించాయి.

**అతి పెద్ద పల్లెటూరు నుంచి..**

బిహార్‌లో 90శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటారు. పట్టణాలు, నగరాలున్నా అవీ దాదాపుగా గ్రామీణ వాతావరణాన్నే పోలి ఉంటాయి. సరైన రోడ్లు, సౌకర్యాలుండవు. ఒక్క రాజధాని పట్నానే రాష్ట్రంలో అతి పెద్ద నగరంగా ఉంటుంది. అదీ గతంలో అతి పెద్ద పల్లెటూరుగా ఉండేది. నీతీశ్ అధికారంలోకి వచ్చాక ఆ నగరం రూపురేఖలను మార్చారు. మాల్స్ వచ్చాయి. గంగా నదీ తీరాన్ని అభివృద్ధి చేశారు.

**బయటికి ఎందుకు వెళ్లాలి?**

రాష్ట్రాన్ని వదిలేసి చదువులు, ఉపాధి కోసం బెంగళూరు, నొయిడా, చెన్నైవంటి నగరాలకు ఎందుకు వెళ్లాలని పట్నాలోని యువత ప్రశ్నిస్తోంది. బిహార్‌లో ఇంకా విద్యా వ్యవస్థ మెరుగుపడలేదనేది వారి ఆరోపణగా ఉంది. అయితే విచిత్రంగా ఈ ప్రశ్నలను వారు నీతీశ్‌నే అడుగుతున్నారు. కొద్దోగొప్పో అభివృద్ధి చేసిన ఆయనే ఇవీ చేయాలని వారు కోరుకుంటున్నారు. నీతీశ్ హయాంలో 3 రకాల అభివృద్ధి జరిగిందనేది పట్నా వాసుల అభిప్రాయం. శాంతి భద్రతలు, విద్యుత్తురోడ్లు ఫ్లైవోవర్లు, మహిళల సాధికారత కోసం ఆయన కృషి చేశారని నమ్ముతున్నారు. గతంలోని యాదవ్‌రాజ్ వ్యవస్థను తేజస్వీ యాదవ్ ఇప్పటికీ అడ్డుకోలేకపోతున్నారని, యాదవ్‌ముస్లింలు ఒకవైపు, మిగతా వారంతా మరోవైపు అన్నట్లుగా ఉన్న పరిస్థితిని ఆయన మార్చలేకపోతున్నారని యువత అభిప్రాయపడుతున్నారు. 'నీతీశ్ హయాంలో రోడ్లు, మౌలిక వసతులు బాగుపడ్డాయి. విద్యుత్తుకోతలు తగ్గాయి. కానీ బిహార్‌కు టెక్ పార్కులు, కంపెనీలు రావాలి' అని పట్నా నుంచి చెన్నై వెళ్లి ఉద్యోగం చేస్తున్న ఓ యువతి అభిప్రాయపడ్డారు. మంచి చదువులు కావాలని, ఉద్యోగాలు స్థానికంగా లభించాలని కోరుతున్నారు. మహిళలకు భద్రత కల్పించడంతోపాటు ఉపాధి అవకాశాలను నీతీశ్ కల్పించారని, ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా మరింత ఎదగాలని ఒడిశాలో చదువుకుంటున్న విద్యార్థిని అభిప్రాయపడ్డారు. రాష్ట్రం కోసం తేజస్వీ మాట్లాడుతున్న తీరు తనను ఆకట్టుకోలేదని, ఆయన అధికారంలోకి రావాలనుకుంటే మరింతగా చేయాల్సి ఉందని పుణెలో పనిచేస్తున్న యువతి స్పష్టం చేశారు. కొత్త ముఖం రావాలని 25 ఏళ్ల యువతి ఒకరు అభిప్రాయపడ్డారు. మనం ఇంకా పెన్షన్ల పెంపు, సబ్సిడీల గురించే ఆలోచిస్తున్నామని, దీర్ఘకాల ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు. మార్పు కోరుకుంటున్నామని, అయితే సమర్థులు ఎవరూ లేరనిపిస్తోందని మరో యువతి అభిప్రాయపడ్డారు.

# రైతులు రుణాలు తిరిగి చెల్లించే అలవాటు చేసుకోవాలి అజిత్ పవార్

మహారాష్ట్ర రైతులు తమ రుణాలను మాఫీ చేయాలనే డిమాండ్ పెరుగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆందోళనకు దిగి ఓ జాతీయ రహదారినీ రైతులు దిగ్బంధించారు. ఈ పరిణామాలపై ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మాట్లాడుతూ.. ప్రతిసారీ మాఫీ కోసం వేచి చూడకుండా, సాధ్యమైతే రుణాలను తిరిగి చెల్లించాలని అన్నారు. ఇటీవల బారామతిలో మాట్లాడిన ఆయన.. రైతుల సమస్యలు పునరావృతం కావడం తనను నిరాశకు గురిచేస్తోందన్నారు. "బ్యాంకులు వడ్డీ లేని రుణాలు ఇచ్చినప్పుడు.. వాటిని తిరిగి చెల్లించే అలవాటు చేసుకోవాలి. ఎన్నిసార్లు ప్రభుత్వం రుణమాఫీ, ఉచితాలు పంపిణీ చేస్తుంది?" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శరద్‌పవార్ ఓ సారి, దేవేంద్ర ఫడణవీస్ ఓ సారి రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వంపై ఆర్థికభారం ఉన్నందున



రుణమాఫీపై వచ్చే ఏడాది జూన్ నాటికి చేసేలా ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చినందున అమలు చేస్తామన్నారు. అయితే, ఇది పునరావృతమయ్యే పద్ధతిగా మారకూడదని, రైతులు కూడా బాధ్యత వహించి సకాలంలో రుణాలను చెల్లించాలని ఆయన సూచించారు.

# హింసను సహించే ప్రసక్తే లేదు – బిహార్ ఘటనపై ఈసీ

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటీవల జన్ సురాజ్ కార్యకర్త హత్యకు గురైన ఘటన నేపథ్యంలో ఎన్నికల సంఘం స్పందించింది. హింసను సహించేది లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలని బిహార్ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. "బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక ఘటనలను సహించే ప్రసక్తే లేదు. శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం. ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లందరికీ అవకాశం లభిస్తుంది. శాంతి భద్రతల నడుమ పోలింగ్ జరుగుతుంది" అని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. కాన్పూర్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఎన్నికల యంత్రాంగం సంసిద్ధతపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. రిటర్నింగ్ అధికారులు, కలెక్టర్లు, ఎస్పీ, ఎన్నికల పరిశీలకులు, భద్రతా సిబ్బంది మొత్తం సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

**విదేశీ రాయబారులు పరిశీలన..**

దేశంలో ఎన్నికల ప్రక్రియ, భాజపా ఎన్నికల ప్రచారం తీరును పరిశీలించేందుకు పలు దేశాలకు చెందిన రాయబారుల బృందం బిహార్‌లో పర్యటిస్తోంది. జపాన్, బ్రిటన్, ఇండోనేసియా, డెన్మార్క్, ఆస్ట్రేలియా, భూటాన్, దక్షిణాఫ్రికా దేశాల రాయబారులు ఈ బృందంలో ఉన్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను తెలుసుకోవడంతోపాటు సీనియర్ పార్టీ నేతలు, ఓటర్లతోనూ భేటీ అవనున్నట్లు సమాచారం.




గతంలో గుజరాత్, హిమాచ్ ప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల సమయాల్లోనూ విదేశీ రాయబారుల బృందాలు ఆయా రాష్ట్రాల్లో సందర్శించాయి. ఇదిలాఉంటే, బిహార్‌లో 243 అసెంబ్లీ స్థానాలకు గాను రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. తొలిదశ నవంబర్ 6, రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుంది.

# కాశీలో దేవ్ దీపావళి.. 10లక్షల దీపాలతో ఏర్పాట్లు!

లఖ్‌నవూ: కార్తిక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5న కాశీలో దేవ్ దీపావళిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. గంగా నది ఘాట్‌లలో లక్షలాది దీపాలను వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. "రాష్ట్ర పర్యాటకశాఖ, వారణాసిలోని మహోత్సవ్ సమితిలు కలిసి దాదాపు 10 లక్షల మట్టి ప్రమిదలను సిద్ధం చేశాయి" అని మంత్రి జైవీర్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. దేవ్ దీపావళి కోసం నగర ఘాట్లతోపాటు గంగా నది తీరంలోని 20 ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వీటి పర్యవేక్షణ కోసం ఒక్కో సెక్టార్‌కు ఓ నోడల్ అధికారిని కూడా నియమించామన్నారు. పౌర్ణమి సాయంత్రం వారణాసి మొత్తం దీపాలతో వెలిగిపోనుందని, కాశీ కథ పేరుతో 25 నిమిషాల 3డీ



ప్రదర్శన కూడా ఉంటుందని చెప్పారు. కాశీ, అయోధ్య గొప్పతనాన్ని చాటి చెప్పేలా 500 డ్రోన్లతో ప్రదర్శన, లేజర్ షో కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయని జైవీర్‌సింగ్ చెప్పారు.

# వెజిటేరియన్ విలేజ్.. ఊరంతా గాంధీ బాటలో..!



లాతేహార్: ఊరు ఊరంతా శాకాహారులతో ఝార్ఖండ్ లాతేహార్‌లోని బర్వాగఢా గ్రామం ప్రత్యేకత చాటుకుంటోంది. ఇక్కడ చిన్నాపెద్దా అంతా మాంసం, గుడ్లకు దూరంగా ఉంటారు. వాస్తవానికి లాతేహార్ ప్రాంతం నాణ్యమైన మేక మాంసానికి ప్రసిద్ధి. కానీ, గ్రామస్థులు మాత్రం ఇంట్లో వండిన సాత్విక ఆహారానికే ప్రాధాన్యం ఇస్తారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు గుడ్లకు బదులు పండ్లు ఇస్తారు. ఇక్కడ చాలామంది తానా భగత్ సమాజానికి చెందినవారు ఉన్నారు. వారు మహాత్మా గాంధీ సరళత, స్వచ్ఛత, అహింస సూత్రాలను పాటిస్తుంటారు. తాము పండించిన వాటినే తింటామని, దీని కారణంగా చాలా మంది ఆరోగ్యంగా ఉంటారని గ్రామస్థులు తెలిపారు. ఆహారపు అలవాట్లు తమ విలువలు, జీవన విధానానికి ప్రతిబింబమని చెబుతున్నారు.

# బీసీఏలో గ్రాడ్యుయేషన్ చేసి.. 'సమోసా వాలా'గా ఎదిగి!

కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బీసీఏ పూర్తిచేసిన ఓ యువకుడు చిన్న మొత్తంలో వ్యాపారం ప్రారంభించి, అతి తక్కువ సమయంలోనే పాపులర్ అయ్యాడు. కోర్బాకు చెందిన మానేశ్వర్ ఉద్యోగాన్ని వదిలి 'బీసీఏ తందూరీ సమోసా వాలా' పేరిట వ్యాపారం మొదలుపెట్టి ఇప్పుడు నగరంలో ఫేమస్ ఫుడ్‌స్టాల్ యజమానిగా ఎదిగి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక కొంతకాలం దుర్గ్, రాయ్‌పుర్‌లో ఉద్యోగం చేశాడు. కానీ ఎక్కువ పని గంటలు, తక్కువ జీతం, కుటుంబానికి సమయం ఇవ్వలేకపోవడంతో అసంతృప్తికి గురయ్యాడు. ఆ సమయంలో సొంతంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. లోకల్ మార్కెట్‌ను పరిశీలించి.. తందూరీ సమోసాలు విక్రయించే ఆలోచన చేశాడు. 2018లో భార్యతో




కలిసి చిన్న స్థాయిలో తోపుడు బండిపై వ్యాపారం ప్రారంభించాడు. తక్కువ కాలంలోనే మానేశ్వర్ వ్యాపారం ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం ఆయన 23 మంది సిబ్బందిని పెట్టి వారికి నెలకు రూ.10-15 వేలు చెల్లిస్తున్నాడు. తన బండికి ఆ పేరు పెట్టడంతో ప్రజలు ఆసక్తితో ఆగి.. రుచి చూసి వెళ్తారని ఆయన చెప్పారు. రోజూ సాయంత్రం కోర్బా చౌపాటీ వద్ద అతడి సమోసా బండి కస్టమర్లకు హాట్‌స్పాట్‌గా మారిందని కస్టమర్లు చెబుతున్నారు.



# ఎన్నికల బరిలో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ సోదరి!

పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు గడువు దగ్గర పడుతున్న వేళ రాజకీయ పార్టీలు ముమ్మర ప్రచారంలో మునిగిపోయాయి. ఈ క్రమంలో దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ సమీప బంధువు దివ్యా గౌతమ్ (సోదరి వరుస) ఎన్నికల బరిలో ఉన్నారు. సీపీఐ(ఎంఎల్)కు చెందిన ఆమె, దిఘా స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానం నుంచి గత రెండు పర్యాయాలు భాజపా నేత సంజీవ్ చౌరాసియా గెలువగా.. ఈసారి మహాగఠ్‌బంధన్ తరఫున ఆయనపై దివ్య పోటీకి దిగారు. పట్నా యూనివర్సిటీ నుంచి మాస్ కమ్యూనికేషన్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన దివ్య.. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో వుమెన్స్ స్టడీస్ విభాగంలో మాస్టర్స్ పట్టా పొందారు. బిట్స్ పిలానీ నుంచి పీహెచ్‌డీ చేశారు. మూడేళ్లపాటు పట్నా వుమెన్స్ కాలేజీలో అధ్యాపకురాలిగా పనిచేసిన ఆమె.. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో నెగ్గి సప్లై ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. పట్నా యూనివర్సిటీ విద్యార్థి నాయకురాలిగా (2012లో) ఉన్న సమయంలోనే దివ్య రాజకీయ ప్రస్థానం మొదలైంది. కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయాల్లోకి రాలేదని, సమాజంలో నిజమైన మార్పును తేవడమే తన ప్రయత్నమన్నారు. విద్య, ఉపాధి, మహిళా భద్రత, ఆరోగ్య సంరక్షణ, స్థానిక అభివృద్ధిపైనే దృష్టి పెడతానని చెబుతున్న దివ్య.. మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఇక సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌ను ప్రస్తావిస్తూ.. తన సోదరుడి పేరును కొన్ని రాజకీయ పార్టీలు వాడుకొని వదిలేశాయని ఆరోపించారు.

# హైవేలపై ప్రమాదాలు.. ఇక కాంట్రాక్టర్లకు భారీ జరిమానా!



జాతీయ రహదారులపై ప్రమాదాలు, మరణాలను తగ్గించే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారిలోని నిర్దిష్ట ప్రాంతంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తే సంబంధిత కాంట్రాక్టర్లకు భారీ జరిమానా విధించాలని రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో నిర్మించే రహదారులకు దీన్ని వర్తింపజేయనున్నట్లు ఓ సీనియర్ అధికారి మీడియాకు వెల్లడించారు. బీవోటీ విధానంలో నిర్మించే హైవేలపై ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లదేనని, వారే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి బీఓటీ పత్రాన్ని సవరించామన్నారు. "నిర్దిష్ట ప్రాంతం.. 500 మీటర్ల పరిధిలో ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టరుకు రూ.25లక్షల జరిమానా విధిస్తాము. మరుసటి ఏడాది ప్రమాదం జరిగితే ఇది రూ.50లక్షలకు పెరుగుతుంది" అని చెప్పారు. హైవే మంత్రిత్వశాఖ పరిధిలో ఇటువంటి ప్రమాద ముప్పు ఉన్న 3500 ప్రాంతాలు ఉన్నాయన్నారు.

## మైక్రోసాఫ్ట్ నియామకాలు మొదలు పెడుతుంది కానీ.. ఏఐకే ప్రాధాన్యం: సత్య నాదెళ్ల



**న్యూఢిల్లీ:** కృత్రిమమేధ రంగంలో దూసుకుపోవడమే లక్ష్యంగా మైక్రోసాఫ్ట్ త్వరలోనే నియామకాలు చేపట్టనుందని ఆ సంస్థ సీఈవో సత్యనాదెళ్ల వెల్లడించారు. ఇప్పటి వరకు వివిధ విభాగాల్లోని ఉద్యోగులకు లేఆఫ్‌లు విధించిన ఈ సంస్థ.. తాజాగా ఏఐని దృష్టిలో పెట్టుకుని నియామకాలు మొదలు పెట్టనుంది. బీజీ2 పాడ్‌కాస్ట్‌లో సత్యనాదెళ్ల మాట్లాడుతూ.. భవిష్యత్తులో కంపెనీ విస్తరణ మరింత ఆటోమేషన్ ఆధారంగా స్మార్ట్‌గా, వ్యూహాత్మకంగా ఉంటుందని అభివర్ణించారు. ప్రస్తుతం చోటుచేసుకుంటున్న మార్పులను గతంలో ఫ్యాక్స్‌ల నుంచి ఈమెయిల్స్, స్ప్రెడ్ షీట్లకు మారిన విప్లవంతో పోల్చారు.

"మా సంస్థలో ఉద్యోగుల సంఖ్యను పెంచనున్నాం. కానీ, ఏఐ శకానికి ముందు ఉన్నట్లుగా మాత్రం ఉండబోదు. అంటే వచ్చే నియామకాలు మొత్తం ఏఐ ప్రభావాన్ని మరింత పెంచనున్నాయేగానీ.. ప్రస్తుతం మాదిరిగా యాంత్రికంగా మాత్రం ఉండదు" అని వెల్లడించారు. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ ఏఐ కోడింగ్ హెల్పర్ వంటి వాటి యాక్సెస్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉద్యోగులు ఏఐ సాయంతో మరింత వేగంగా పనిచేయడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నట్లు సత్య నాదెళ్ల వెల్లడించారు.

అక్టోబరులో వాహన విక్రయాలు అదుర్స్

దాదాపు ఏడాది నుంచి మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల సంఖ్యలో భారీ మార్పులు లేవు. ఇక 2022 ఆర్థిక సంవత్సరం నాటికి కంపెనీ ఉద్యోగుల సంఖ్య ఏటా 22శాతం పెరుగుతూ వచ్చింది. కానీ, ఈ ఏడాది మాత్రం దాదాపు 15,000 ఉద్యోగాలను తగ్గించారు. అయినా సంస్థలో ఉద్యోగుల సంఖ్య 2,00,000 దాటేసింది.

## ఉద్యోగుల ప్రతిభకు 'ఎస్‌బీఐ-స్టార్' అవార్డ్




**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఉద్యోగుల వ్యక్తిగత ప్రతిభను గుర్తించేందుకు ప్రత్యేక అవార్డును ప్రకటించింది. 'ఎస్‌బీఐ-స్టార్ (స్టాఫ్ టాలెంట్ అక్నాలెడ్జ్‌మెంట్ అండ్ రికగ్నిషన్)' పేరిట ప్రతి ఏడాది ఈ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపింది. కళలు, సాహిత్యం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఈ అవార్డు ద్వారా సత్కరించనుంది. ఉద్యోగులకు ప్రోత్సాహం, సంస్థపట్ల గౌరవభావం పెంపొందించాలనే ఉద్దేశంతో రూపొందించిన ఈ కార్యక్రమం గురించి బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది.

'ఉద్యోగులను వృత్తిపరంగా మాత్రమే కాకుండా వ్యక్తిగత స్థాయిలోనూ గుర్తించడం చాలా ముఖ్యం. వారి ఆసక్తులు, అభిరుచులు, సమాజానికి అందించే సేవలు కూడా ప్రశంసనీయం. ఈ అవార్డు ఆ దిశగా ఒక ముందడుగు' అని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఎస్‌బీఐలో ఎంతోమంది ఉద్యోగులు తమ వ్యక్తిగత జీవితాల్లో సృజనాత్మకత, పట్టుదలతో విశేష ప్రతిభ కనబరచిన ఉదాహరణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ఎదిగిన ప్రతిక్షా టోండ్‌వాల్కర్, చూపు లేకపోయినా అంకితభావంతో సహోద్యోగులను, సమాజాన్ని ప్రేరేపిస్తున్న సన్వలి, 71 ఏళ్ల వయసులో చార్టర్డ్ అకౌంటెన్సీ పరీక్షలో విజయం సాధించిన రిటైర్డ్ బ్యాంకర్ తారాచంద్ అగర్వాల్, భారత బ్లైండ్ క్రికెట్ జట్టుకు ఐదు సార్లు వరల్డ్‌కప్ విజయం అందించిన అర్జున అవార్డు గ్రహీత ఇల్లూరి అజయ్‌కుమార్ రెడ్డి వంటి వారి గురించి ప్రస్తావించారు.

ఉద్యోగుల ప్రతిభ సంస్థ అభివృద్ధికి, కొత్త ఆవిష్కరణలకు దోహదపడుతుందని బ్యాంక్ పేర్కొంది. ఈ క్రమంలో ఎస్‌బీఐ-స్టార్ అవార్డును సమగ్రమైన, పారదర్శక విధానంలో అందించనున్నట్లు తెలిపింది. ఉద్యోగులు స్వయంగా తమను నామినేట్ చేసుకునే అవకాశం ఉంటుందని, అనంతరం ప్రతి సర్కిల్ లేదా విభాగం వారి ప్రతిభను నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేస్తుందని బ్యాంక్ వివరించింది. తుది జాబితాను ముంబయిలోని కార్పొరేట్ సెంటర్ నిర్ణయిస్తుంది. 2.45 లక్షల మందికి పైగా ఉన్న ఉద్యోగుల్లో ప్రోత్సాహం, గౌరవ భావనను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎస్‌బీఐ తెలిపింది.

## అక్టోబరులో వాహన విక్రయాలు అదుర్స్

**పండగల సీజన్‌లో పెరిగిన గిరాకీ**

**కలిసొచ్చిన జీఎస్‌టీ రేట్ల కోత**



**న్యూఢిల్లీ:** వాహన విక్రయాలు గత నెలలో దుమ్ము రేపాయి. పండగల సీజన్‌లో సహజంగానే కొత్త వాహనాలు కొంటారు. దీనికితోడు జీఎస్‌టీ రేట్లను తగ్గించడం కలిసొచ్చింది. గత నెలలో మారుతీ సుజుకీ ఇండియా 2,20,894 వాహన విక్రయాలతో అగ్రస్థానంలో నిలిచిందని, అక్టోబరుకు సంబంధించి సంస్థ అత్యధిక విక్రయాలు ఇవేనని సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. నవరాత్రి ప్రారంభం (సెప్టెంబరు 22) నుంచి 5 లక్షల బుకింగ్‌లు వచ్చాయని, 4.1 లక్షల వాహనాలను కొనుగోలుదార్లకు అందించినట్లు వెల్లడించారు. దేశీయంగా మొత్తం 1,80,675 వాహనాలను విక్రయించామని, 2024 అక్టోబరు నాటి 1,63,130 కంటే ఇవి 10.75% అధికమన్నారు.

నవరాత్రి నుంచి దీపావళి వరకు టాటా మోటార్స్ లక్ష వాహనాలను డెలివరీ చేసింది. ఇందులో 38,000 నెక్సాన్‌లు, 32,000 పంచ్‌లు ఉన్నాయి. ధనత్రయోదశి-దీపావళి డెలివరీలు ఏకంగా 25,000 మార్కును అధిగమించాయి. అక్టోబరులో మాత్రం 61,295 ప్రయాణికుల వాహనాల (పీవీల)నే అమ్మింది. కియా అమ్మకాలు కూడా 30% వృద్ధి చెందాయి. మహీంద్రా అండ్ మహీంద్రా మొత్తం 1,20,142 వాహనాలను విక్రయించగా, ఇందులో 71,624 ప్రయాణికుల వాహనాలు.

కార్ల డెలివరీ కోసం తయారీ కంపెనీలు రైల్వే నెట్‌వర్క్‌ను వినియోగించుకున్నాయి. ఎలక్ట్రానిక్ పరికరాల సరఫరాలో ఆటంకాలు, వాహన ఉత్పత్తి స్థిరత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ మొబిలిటీ లైట్ వెహికల్ ప్రొడక్షన్ ఫోర్‌క్యాస్టింగ్ అసోసియేట్ డైరెక్టర్ గౌరవ్ వంగాల్ వెల్లడించారు.




# నెరవేరిన కల..

**తొలిసారి వరల్డ్ కప్ కైవసం**

**చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు...**

**మహిళల ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టు**

**ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం**

**బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ (87), దీప్తి శర్మ (58) హాఫ్ సెంచరీలు**

**బౌలింగ్‌లో 5 వికెట్లతో దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించిన దీప్తి శర్మ**

**సఫారీ కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీ వృథా**

**భారత ఆల్‌రౌండర్ల ప్రదర్శనతో సొంతమైన ప్రపంచ టైటిల్**

ముంబై: భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. కోట్లాది మంది అభిమానుల ఆశలను నిజం చేస్తూ తొలిసారిగా ఐసీసీ మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ అద్భుత ఇన్నింగ్స్‌కు, చివర్లో దీప్తి శర్మ ఆల్‌రౌండ్ ప్రదర్శన తోడవడంతో భారత్ జగజ్జేతగా నిలిచింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వీరోచిత సెంచరీ చేసినా, తన జట్టును గెలిపించలేకపోయింది.

ఈ మెగా ఫైనల్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్, ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు ఓపెనర్లు స్మృతి మంధన (45), షఫాలీ వర్మ (87) అద్భుతమైన శుభారంభం అందించారు. ముఖ్యంగా షఫాలీ తనదైన శైలిలో దూకుడుగా ఆడి కేవలం 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసి భారీ స్కోరుకు పునాది వేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం జెమీమా రోడ్రిగ్స్ (24), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (20) త్వరగానే వెనుదిరిగినా, ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకుంది. చివరి ఓవర్లలో వికెట్ కీపర్ రిచా ఘోష్



(24 బంతుల్లో 34) మెరుపులు మెరిపించడంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగుల భారీ స్కోరు సాధించింది. సఫారీ బౌలర్లలో అయాబొంగా ఖాకా 3 వికెట్లు పడగొట్టింది.

299 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అయితే, కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఆమె మాత్రం అద్భుతమైన షాట్లతో భారత బౌలర్లపై ఒత్తిడి పెంచింది. కేవలం 98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసుకుంది. అయితే, మిగతా బ్యాటర్ల నుంచి ఆమెకు సరైన సహకారం అందలేదు. సఫారీ ఇన్నింగ్స్‌లో అనెరీ డెర్క్‌సెన్ (35) మినహా ఎవరూ రాణించలేకపోయారు.

## అంతర్జాతీయ టీ20లకు కేన్ విలియమ్సన్ గుడ్‌బై

**న్యూజిలాండ్:** స్టార్ క్రికెటర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ టీ20లకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతానని స్పష్టం చేశాడు. 2011లో జింబాబ్వేపై టీ 20ల్లోకి ప్రవేశించిన కేన్ మామ.. వ్యవహరించాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యాన్ని వహించాడు. కాగా, తన అతర్జాతీయ టీ20 కెరీర్ పట్ల కేన్ విలియమ్సన్ సంతృప్తి వ్యక్తం



అంతర్జాతీయంగా 93 టీ20లు ఆడి 2,575 పరుగులు చేశాడు. ఇందులో 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 95. చివరి మ్యాచ్‌ను 2024లో ఇంగ్లాండ్‌పై ఆడాడు. కివీస్ తరపున టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 2021లో న్యూజిలాండ్ జట్టును ప్రపంచకప్ ఫైనల్‌ను తీసుకొచ్చాడు. 2016 ప్రపంచకప్‌లో జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. 75 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా చేశాడు. ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ ఫార్మట్ నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయమని భావించానని, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటిస్తే.. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే జట్టు కూర్పుపై సెలెక్టర్లకు ఓ స్పష్టత ఏర్పడుతుందన్నాడు. మున్ముందు జట్టు ఆడబోయే సిరీస్‌లకు సన్నద్ధం కావాల్సి ఉందని, మెకరికల్లాంటి యువ క్రికెటర్లకు అవకాశం లభిస్తుందని తెలిపాడు. మిచెల్ శాంట్నర్‌ను అద్భుతమైన కెప్టెన్‌గా అభివర్ణించాడు.

## తొలి అనధికారిక టెస్టు.. భారత్‌ను గెలిపించిన పంత్



**బెంగళూరు:** దక్షిణాఫ్రికా-ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్టులో భారత్-ఎ జట్టు విజయం సాధించింది. 275 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన భారత్ 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రిషభ్ పంత్ 90, ఆయుష్ బదోని 34, అంశుల్ కంబోజ్ (37లి) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో టియాన్ వాన్ 3, మొరెకి 2 వికెట్లు తీశారు. ఒకులె, లూథో చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 309, భారత్ 234 పరుగులు చేశాయి. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 199 పరుగులు చేసింది.

# దంచేసిన సుందర్..

**సిరీస్ సమం చేసిన భారత్**

**హోబర్ట్:** పొట్టి సిరీస్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. గెలవక తప్పని మ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టింది. కంగారులు నిర్దేశించిన 187 పరుగుల ఛేదనలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24), తిలక్ వర్మ(2 9)లు దూకుడుగా ఆడారు. నాథన్ ఎల్లిస్ మూడు వికెట్లు తీసినా ఆసీస్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్). డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన వాషీ.. జితేశ్ శర్మ(22 నాటౌట్) జతగా ధనాధన్ ఆడి అద్భుత విజయాన్ని అందించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ వర్షార్పణం కాగా.. ఇరుజట్లు చెరొక విజయంతో 1-1తో సమంగా ఉన్నాయి.

ఆసియా కప్ ఛాంపియన్‌గా తొలి టీ20 సిరీస్ ఆడుతున్న భారత జట్టు విజయంతో సిరీస్‌లో నిలిచింది. రెండో మ్యాచ్‌లో పేస్‌కు పడిపోయిన టీమిండియా ఈసారి పక్కా వ్యూహంతో ఆసీస్‌ను దెబ్బకొట్టింది. విజయంతో సిరీస్‌లో ముందంజ వేయాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలకు చెక్ పెట్టింది.

### ఎల్లిస్ దెబ్బతీసినా..

మూడో టీ20లో ఆస్ట్రేలియాను కట్టడి చేసిన భారత్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(25) సిక్సర్లతో దడ పుట్టించాడు. తొలి ఓవర్లోనే సిక్సర్ల్ బాదిన అభిషేక్.. సీన్ అబాట్ వేసిన రెండో ఓవర్ చివరి మూడు బంతులను 4, 6, 4 గా మలిచాడు. అయితే.. రెండో



టీ20లో హేజిల్‌వుడ్ మాదిరిగా నాథన్ ఎల్లిస్(3-36) ఈసారి దెబ్బకొట్టాడు. చితక్కొడుతున్న అభిషేక్‌ను షార్ట్‌పిచ్ బంతితో బోల్తా కొట్టించిన ఎల్లిస్ కాసేపటికే ఫామ్‌లో లేని శుభ్‌మన్ గిల్(15)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. మూడు వికెట్లు పడినా తనదైన షాట్లతో అలరించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24) టిమ్ డేవిడ్ ఓవర్లో మిడాన్ దిశగా సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

ప్రధాన ఆటగాళ్లు ఔటైనా.. తిలక్ వర్మ(29) జతగా అక్షర్ పటేల్(17) ధనాధన్ ఆడాడు. నాలుగో వికెట్‌కు 35 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని ఎల్లిస్ విడదీశాడు. అయినా సరే.. వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్) మాత్రం తడబడకుండా అబాట్ వేసిన 14వ ఓవర్లో రెచ్చిపోయిన అతడు వరుసగా 4, 6, 6 తో 19 రన్స్ పిండుకున్నాడు. కానీ.. ఆ మరుసటి ఓవర్లోనే బార్ట్‌లెట్ సంధించిన స్లో డెలివరీకి తిలక్ వికెట్ కీపర్‌కు దొరికాడు. జితేశ్ శర్మ(22 నాటౌట్) అండగా మరో వికెట్ పడకుండా జట్టును గెలిపించారు. 19వ ఓవర్ మూడో బంతికి జితేశ్ బౌండరీ బాదడంతో 5 వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టీ20 నవంబర్ 6న జరుగనుంది.

### డేవిడ్, స్టోయినిస్ చెలరేగగా

టాస్ ఓడి బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు ఆరంభంలో ఆస్ట్రేలియాను ఒత్తిడిలోకి నెట్టింది. అర్ష్‌దీప్ సింగ్ (3-35) విజృంభణతో మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును టిమ్ డేవిడ్(74), మార్కస్ స్టోయినిస్(64) అర్ధ శతకాలతో ఆదుకున్నారు. టాపార్డర్ విఫలమైనా జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకున్న ఈ ఇద్దరూ పెద్ద షాట్లతో విరుచుకపడి స్కోర్ వంద దాటించారు. డేవిడ్ ఔటయ్యాక గేర్ మార్చిన స్టోయినిస్.. మాథ్యూ షార్ట్(26 నాటౌట్) దంచేశాడు. దాంతో.. కంగాఊ టీమ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి186 పరుగులు చేసింది.

MOVIE TIME

# బాలీవుడ్ పైనే ఫోకస్ పెడుతున్న బబ్లీ బ్యూటీ



టాకీస్: టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రాశి ఖన్నా.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బబ్లీ బ్యూటీ. రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. కానీ ఈ అమ్మడు అవకాశం వస్తే ఏ బాషలోనైనా నటించి మెప్పిస్తాను అంటుంది. ప్రస్తుతం యంగ్ బ్యూటీస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. వారికి గట్టిపోటీ ఇచ్చేలా రాశీ ఖన్నా కూడా గ్లామర్ గేట్లు ఎత్తేసి కవ్విస్తుంది. ఈ మధ్య కాలంలో రాశిఖన్నా పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే కుర్రకారుకు నిద్ర పట్టడం లేదు. ఆ రేంజ్ లో అందాలతో అదరగొడుతుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే గతంలో రాశిఖన్నా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. "కమర్షియల్ చిత్రాలు మాత్రమే కంటెంట్ ఉన్న సినిమాల్లోనటించడం తనకు ఇష్టమని చెప్పుకొచ్చింది రాశీ ఖన్నా.'నాకు కమర్షియల్ సినిమాలంటే చాలా ఇష్టం. కమర్షియల్ సినిమాలంటే వెంటనే ఓకే చెప్పేస్తా.. కానీ అలాంటి చిత్రాలు చేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. అలాంటి ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. నేను నటిగా ఎదగాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నా".. "మంచి కంటెంట్ ఉన్న సినిమాల్లో అవకాశం వస్తే ఆ సినిమానే మన ఎదుగుదలకు కారణం అవుతుంది. నటిగా నన్ను నేను నిరూపించుకోవడానికి మరో అవకాశం దక్కుతుంది. అలాంటి సినిమాలు ఎక్కువగా చేయాలని కోరుకుంటున్నా. చాలా కాలంగా సౌత్‌లో సినిమాలు చేస్తున్నా.. కానీ అలాంటి చిత్రాలే హిందీలో చేస్తే ఎలాంటి ఎగ్జైయిట్‌మెంట్ ఉండదు అని రాశిఖన్నా చెప్పుకొచ్చింది.

### బాలయ్య-గోపీచంద్ మలినేని మూవీపై
## క్రేజీ అప్‌డేట్.. పోస్టర్ వైరల్




టాకీస్: నటసింహ నందమూరి బాలకృష్ణ వయసు 60 దాటినా కూడా యాక్షన్ మోడ్‌లో దూసుకెళ్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, తన మరోసారి చాటుకుంటున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ భారీ విజయాన్ని అందుకుంది. ఆ చిత్రానికి సీక్వెల్‌గా అఖండ 2 సిద్ధమవుతుండగా, బాలయ్య-బోయపాటి కాంబినేషన్‌లో ఇది నాలుగో సినిమా కావడం విశేషం. ఈ సినిమా డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే, బాలకృష్ణ తదుపరి ప్రాజెక్టు ఎన్‌బీకే 111 గురించి కొత్త అప్‌డేట్ వెలువడింది. వీర సింహారెడ్డి తర్వాత మళ్లీ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య నటించబోతున్నారు. వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేస్తూ .. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది రేపు వెల్లడించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "రేపు మధ్యాహ్నం 12:01 గంటలకు చరిత్ర యుద్ధభూమి దాని రాణిని స్వాగతించడానికి సిద్ధంగా ఉంది. సామ్రాజ్యం రేపు ఆమె గంభీరమైన రాకను చూస్తుంది" అని క్యాప్షన్ జోడించారు. పోస్టర్లో బీభత్సమైన యుద్ధభూమి దృశ్యం, వెనుక వరల్డ్ మ్యాప్‌తో కూడిన లుక్ చూపించారు. ఇది చూసి అభిమానులు ఈ సినిమా చారిత్రాత్మక నేపథ్యంతో రూపొందుతోందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నయనతారను ఈ చిత్రంలో రాణిగా చూడబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దానిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. రేపటి మధ్యాహ్నం అసలు విషయం తెలిసిపోనుంది.
ఎస్. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ ఎన్‌బీకే 111 హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. బాలకృష్ణను మరోసారి ఓ శక్తివంతమైన పాత్రలో చూడబోతున్నామనే ఉత్సాహం అభిమానుల్లో వెల్లివిరుస్తోంది. ఈ సినిమాతో బాలయ్య మరోసారి తనలోని నట విశ్వరూపాన్ని చూపించబోతున్నట్టు అర్థమవుతుంది.

====

## హైప్ పెంచుతున్న అజయ్ ది బ్రెయిన్ లుక్స్..

టాకీస్: నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతోపాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా స్టార్ హీరోల సినిమాల్లో నటించి యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అజయ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ది బ్రెయిన్. సస్పెన్స్, క్రైం కథల కోసం తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తుంటారని తెలిసిందే. ది బ్రెయిన్ కూడా ఇదే జోనర్‌లో వస్తోంది. అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ది బ్రెయిన్ షూటింగ్ చిత్తూరు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతోంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని క్రైం సస్పెన్స్ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని డైరెక్టర్ అశ్విన్ కామరాజ్ కొప్పాల. కేసులను ఇన్వెస్టిగేషన్ క్రమంలో సీరియస్‌గా కనిపిస్తున్నట్టు ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మెదడుకు పుస్తెల తాడు వేలాడుతుండగా.. పైనుంచి మోలను సుత్తెతో మెదడులోకి కొడుతున్న స్టిల్ కంటెంట్‌లో ఏదో కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు చెబుతోంది.



### ట్రెండ్ సెట్ చేసేందుకు
## పృథ్వీరాజ్ సుకుమారన్ రెడీ..



**టాకీస్:** తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు పృథ్వీరాజ్ సుకుమారన్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఫొటో రూపంలో నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రానికి జేక్స్‌బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ క్రేజీ కంపోజర్ ట్రెండ్ సెట్టింగ్ సాంగ్‌ను రెడీ చేస్తున్నాడు. ప్రస్తుతం విలాయత్ బుధ ప్రోమో సాంగ్ షూటింగ్‌ను కోచిలో షూట్ చేస్తున్నారు. త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుందని తెలియజేశారు మేకర్స్. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో విడుదల చేసిన టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్‌లో నువ్వేమైనా పుష్ప అనుకుంటున్నవా రా.. అని పోలీసాఫీసర్ అంటుంటే.. నో తను ఇంటర్‌నేషనల్.. మనం లోకల్ అని అంటున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. 2020లో మలయాళం రైటర్ జీఆర్ ఇందుగోపన్ విలాయత్ బుద్ధ అనే (మలయాళం) నవలను లాంచ్ చేయగా.. ఈ నవల ఆధారంగా విలాయత్ బుద్ధ తెరకెక్కుతోంది. ఈ నవలకు సూపర్ క్రేజ్ రావడంతో పెద్ద సంఖ్యలో అమ్ముడైంది. ఓ స్కూల్ టీచర్ తన ఇంటి ప్రాంగణంలో అరుదైన గంధపు చెట్లను రహస్యంగా పెంచుతుంటాడు.

### షారుఖ్ ఖాన్ 'కింగ్'
## టైటిల్ గ్లింప్స్ రిలీజ్

**టాకీస్:** బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ పుట్టినరోజు (నవంబర్ 2) సందర్భంగా ఆయన కొత్త సినిమా 'కింగ్'కు సంబంధించిన అప్‌డేట్ విడుదలైంది. అభిమానులకు బర్త్‌డే ట్రీట్‌గా.. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ నుంచి టైటిల్ గ్లింప్స్‌ని విడుదల చేసింది చిత్రబృందం. పఠాన్ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తుంది. ఈ సినిమా 2026 చివర్లో విడుదలయ్యే అవకాశం ఉంది.




Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.